**పత్రికా ప్రకటన** **తేది.23.08.2017.**

## స్టూడెంట్స్ హాస్టల్ నందు సెల్‌ఫోన్స్ దొంగిలిస్తున్న పాత నేరస్తుడు అరెస్టు

## అతని వద్దనుండి రూ.20 వేలు విలువ చేసే సెల్‌ఫోన్స్ స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.23.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, ఏలూరు రోడ్డులోని, విజయటాకీస్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్తుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో విష్ణువర్దనరావు వీది, ఓంకార్ పురుషుల హాస్టల్ నందు రెండు సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద రెండు సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకోవడమైనది.

విచారణలో విజయవాడ, కొత్తపేటకు చెందిన వర్రే గురు శివ కుమార్ అలియాస్ పినాయిల్ (38 సం॥) పినాయిల్ అమ్ముకుని జీవనం గడుపుతండేవాడు విజయవాడ నగరంలోని గవర్నర్ పేట, సత్యన్నారాయణపురం, ఒన్‌టౌన్, టూటౌన్, సూర్యావుపేట, మాచవరం మరియు పటమట పోలీసుస్టేషన్ పరిదిలో దొంగతనాలు చేసి జైలుకు వెళ్ళి ఈ మద్యకాలంలో జైలు నుండి బయటకు వచ్చి తన పాత పవృత్తిని మానక తనకు ఉన్నటువంటి చెడు వ్యసనాలను తీర్చుకోను నిమిత్తం మరలా దొగతనం చేయాలని నిర్ణయించుకుని ది.31.07.2017వ తేది తెల్లవారు జామున, సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో విష్ణువర్దనరావు వీది, ఓంకార్ పురుషుల హాస్టల్ నందు శ్యాంమ్‌సంగ్-1, లెనోవా-1 రెండు సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు, వాటిని ఈ రోజు ఏలూరు రోడ్డులోని, విజయటాకీస్ వద్ద అమ్మెనిమిత్తం ఇక్కడ అనుమానంగా తిరుగుతుండగా సి.సి.యస్. పోలీసువారు అనుమానం మీద అదుపులోకి తీసుకుని విచారించగా విచారణలో రెండు సెల్‌ఫోన్‌లు దొంగిలించినట్లు వెల్లడికావడంతో అతని వద్దనుండి 20,000/-ల విలువ చేసే శ్యాంమ్‌సంగ్-1, లెనోవా-1, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.23.08.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎన్.టి.ఆర్ కాప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న వర్రే గురు శివ కుమార్ అలియాస్ పినాయిల్ (38 సం॥) అరెస్ట్ చేసి, అతని వద్దనుండి 20,000/-ల విలువ చేసే శ్యాంమ్‌సంగ్-1, లెనోవా-1 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --